తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
2 ఏప్రిల్ 2025
పేజీలు : 8

# పేదల ఆకలి తీర్చేందుకే..
# సన్న బియ్యం పంపిణీ




**ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి**
**జిల్లా కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే**
**అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్**

**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 1, (జనం సాక్షి):**
రాష్ట్రంలోని పేద ప్రజల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ పర్ణిక రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఏడో వార్డులోని అశోక్ నగర్‌లోని చౌక ధర దుకాణం నెం.37లో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఐదు మంది లబ్ధిదారులకు సన్న బియ్యం సంచులను తూకం వేసి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం నాసిరకమైన దొడ్డు బియ్యం ఇవ్వడంతో పేదలు దొడ్డు బియ్యం తినలేక దళాలకు అమ్ముకున్నారన్నారు. పేదలకు దొడ్డు బియ్యం ఉపయోగపడటం లేదన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ మంచి ఆలోచనతో పేదలందరికీ ఆకలి తీర్చుతూ నేడు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇదో చారిత్రక పథకమని భవిష్యత్తులో ఏ ప్రభుత్వం వచ్చినా ఈ పథకాన్ని కొనసాగించక తప్పదన్నారు. అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ పేదలకు ఉప యోగపడే విధంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.




మిగతా 2లో..




# హెచ్‌సియు భూములపై ప్రభుత్వం వెనక్కి తగ్గాలి

**గద్వాల్ రూరల్ ఏప్రిల్ 1 (జనంసాక్షి)**
భూములను వేలం రద్దు చెయ్యాలని బిఆర్ఎస్ కోఆర్డినేటర్ కురువపల్లయ్య అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీ పీజీ కేంద్రంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులతో కలిసి నిరసన చేశారు. హెచ్‌సియూ భూముల వేలాన్ని నిలిపి వేస్తున్నామని వెంటనే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి

**ప్రజా సంఘాల నాయకుల ముందస్తు అరెస్ట్**




**మాగనూర్, ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** హెచ్‌సియులో జరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో మంగళవారం మాగనూర్ మండలంలో పోలీసులు ప్రజా సంఘాల నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మొద్దని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుంజనూర్ ఆంజనేయులు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కోల్పూర్ నర్సింలు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నయీమ్ ఎం సురేష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం పునరాలోచన చేసి యూనివర్సిటీ భూములను యూనివర్సిటీలకి ఇవ్వాలన్నారు. మిగతా 2లో..

## మహాస్వామి ఆశ్రమం సందర్శించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 1 (జనం సాక్షి)**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట్ మండలం తంగేడి పల్లి గ్రామంలో శ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి 30వ జన్మదినోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్పాండే స్వామి ఆశ్రమం సందర్శించి ప్రత్యక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామిని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమ ంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు, రాష్ట్ర జిల్లా మండల నాయకులు సదాశివ పెట్ మండల అధ్యక్షులు ఆదిత్య స్వామివారి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.



## ఆసుపత్రులలో అత్యుత్తమ వైద్య సేవలు

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 1 (జనం సాక్షి) :**
మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడం, మెరుగైన నిర్వహణకు గుర్తింపుగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. జిల్లాలోని మనోహరబాద్ మండల ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్, మందులు నిల్వచేయి స్టోర్ రూమ్ పరిశీలించారు. ఆయా వార్డుల్లో రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. పలువురు బాలింతలతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్పోరేట్ ఆసుపత్రులకు దీటుగా అత్యాధునిక పరికరాలు, మౌలిక సదుపాయాలు, వసతులతో జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నారని జిల్లాలో వైద్య ప్రమాణాలు మెరుగయ్యాయని చెప్పడానికి మరో నిదర్శనమిదే అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడం, ఆసుపత్రిలోని అన్ని విభాగాల మెరుగైన నిర్వహణకు ప్రభుత్వ ఆసుపత్రులు తార్కాణాలుగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సంఘవిద్రోహులపై అప్రమత్తం

**- జహీరాబాద్‌లో ఎస్పీ పరితోష్ పంకజ్ ఆకస్మిక తనిఖీలు**



**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 01, (జనం సాక్షి) :**
అల్లరి మూకలు, సంఘవిద్రోహులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. మంగళవారం నాడు పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జహీరాబాద్ డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డితో కలిసి జహీరాబాద్ పట్టణ, గ్రామీణ, కోహిర్ పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్ సిబ్బందికి నేరాల నియంత్రణ, అక్రమ దందా, సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ రవాణా తదితర అంశాలపై సూచనలు, సలహాలిచ్చారు. తనిఖీలో జిల్లా ఎస్పీ వెంబడి జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, సీఐ శివలింగం ఉన్నారు.

# జింకపై వీధి కుక్కల దాడి

**తీవ్ర గాయాలైన జాతీయ జంతువును రక్షించిన రైతులు**



# సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే కేసులు నమోదు

**- గద్వాల సీఐ టంగుటూరి శ్రీను**



**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్1(జనం సాక్షి):**
గతంలో ఎప్పుడో జరిగినా వివాదాలు పరిష్కరించబడి ప్రశాంతంగా ఉన్నప్పటికీ వాటికి సంబంధించిన వీడియోస్‌ను మరల సోషియల్ మీడియాలో పోస్టు చేసి తప్పుడూ కథనాలను సోషల్ మీడియా పోస్టు చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని గద్వాల సిఐ టంగుటూరి శ్రీను హెచ్చరించారు. గతంలో అనగా సుమారు 3 సంవత్సరాల క్రితం కె. టి.దొడ్డి మండలం ఇర్కిచేడు గ్రామంలో డా. బి. అర్. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో గ్రామంలో వివాదాలు జరుగగా ఆ సమయంలో గ్రామ పెద్దలు, రెవెన్యూ, పోలీస్ అధికారులు మాట్లాడి డా.బి.అర్.అంబేద్కర్ విగ్రహంను ఘనంగా ఏర్పాటు చెయ్యడం జరిగింది. సుమారు 3 సంవత్సరాలుగా గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు కలిసి మెలిసి జీవిస్తున్నారు. అందుకు సంబంధించిన ప్రస్తుత పోటో కూడా చూడవచ్చు, కానీ పాత వీడియోస్ ను కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో మరలా పోస్టు చేస్తూ ఫేక్ న్యూస్ రాస్తూ షేర్ చెయ్యడం జరుగుతుందనీ, అట్టి వారిపై జిల్లా సోషల్ మీడియా సెల్ నిఘా ఉంచిందనీ, వారిని గుర్తించి చట్ట ప్రకారం కేసులు నమోదు చెయ్యడం జరుగుతుందనీ, సోషల్ మీడియాలోఎవ్వరు కూడా ఫేక్ న్యూస్‌ను సర్క్యులేట్ చేయవద్దు ఉల్లగించిన వారిపై కేసులు నమోదు చెయ్యడం జరుగుతుందనీ సీఐ శీను అన్నారు.

# జింకపై వీధి కుక్కల దాడి

**న్యాల్ కల్, ఏప్రిల్ 01, (జనం సాక్షి) :**
జాతీయ జంతువు (జింక)పై గ్రామ సింహాలు (శునకాలు) దాడి చేసిన సంఘటన సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, చినిగేపల్లి గ్రామ శివారులో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానిక రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం 7 గంటల సమయంలో గ్రామానికి చెందిన రైతు కిష్టారెడ్డి వ్యవసాయ పొలంలో జాతీయ జంతువు (జింక) సంచరిస్తుండగా సమీపంలోనే ఉన్న మూడు గ్రామ సింహాలు (శునకలు) ఒక్కసారిగా మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. దాడి చేయడంతో ఓ కాలు విరగ్గా, శరీరంపై రక్త గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న సమీప రైతులు కిష్టారెడ్డి, నయూమ్ పాటిల్, సురేష్, రమేష్, తదితరులు గాయపడ్డ జింకను ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. మెరుగైన చికిత్స కోసం జింకను ఆటోలో జహీరాబాద్ ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు.

## నేటి నుంచి సన్న రకం బియ్యం పంపిణీ

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు**

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 01 జనంసాక్షి**



ఏప్రిల్ 2 నుండి వనపర్తి జిల్లాలో తెల్ల రేషన్ కార్డుల వారికి చౌక ధర దుకాణాల నుండి ఉచితంగా సన్న రకం బియ్యం సరఫరా చేయనున్నట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు బుధవారం నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆయా నియోజకర్గాల్లో స్థానిక శాసన సభ్యులు చౌక ధర దుకాణాల్లో సన్న రకం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 1,59,353 తెల్ల రేషన్ కార్డులు ఉండగా 5,22,367 మంది కుటుంబ సభ్యులు ఉన్నట్లు గణాంకాలు వెల్లడించారు. రేషన్ కార్డులోని ఒక్కో కుటుంబ సభ్యునికి నెలకు 6 కిలోల చొప్పున సన్న రకం బియ్యం ఉచితంగా ఇవ్వనున్నారు. దీనికోసం జిల్లాలో 3309 మెట్రిక్ టన్నుల సన్న రకం బియ్యం అవసరం ఉంటుంది. బుధవారం నుండి జిల్లాలోని మొత్తం 324 చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాలో సన్న రకం బియ్యం పంపిణీ చేయుటకు అవసరమైన ధాన్యం నిల్వలు ఉన్నట్లు అదనపు కలెక్టర్ వివరించారు.జిల్లాలోని తెల్ల రేషన్ కార్డు కుటుంబాలు ప్రభుత్వం ద్వారా ఇస్తున్న ఉచిత సన్న రకం బియ్యాన్ని తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పేదల ఆకలి తీర్చేందుకే సన్న బియ్యం పంపిణీ



ఊట్లలో సన్నబియ్యం ప్రారంభించిన నాయకులు



నారాయణ ఖేడ్ : మున్సిపల్ పట్టణంలో ని 3వ వార్డులో ఎమ్మెల్యే సంజీవరెడ్డి



సన్న బియ్యం పంపిణీలో మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ సైదులు, జిల్లా సివిల్ సప్లై అధికారి బాల్ రాజు, తాసిల్దార్ అమరేంద్ర కృష్ణ , మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి సలీం,మార్కెట్ డైరెక్టర్లు బాయ్ శరణప్ప, తాహెర్ హుస్సేన్, ఆర్టీవో బోర్డు మెంబర్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గందె చంద్రకాంత్, మనోహర్ గౌడ్,సుధాకర్,మాజీ కౌన్సిలర్లు బండి రాజేశ్వరి,మహేష్, రమేష్, కోట్ల రవీందర్ రెడ్డి,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

**రేషన్ షాపుల్లో ఉచిత సన్న బియ్యం ప్రారంభించడం చారిత్రాత్మకం**

**రాష్ట్ర టీ పిసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి**

నంగునూర్ ఏప్రిల్ 1, (జనం సాక్షి):
నంగునూరు మండలం కేంద్రంలో సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పట శంకర్, పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వం పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం ఇవ్వడం చారిత్రాత్మకమైనది అని అన్నారు. బ్లాక్ అధ్యక్షులు సత్తన్న, ముస్తాల యాదగిరి, చె లికాని యాదగిరి,మోతకాని కనకయ్య, రాగల కృష్ణ,తిప్పని రాజేష్, తిరుపతి, పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

**జిన్నారం ఏప్రిల్ 01(జనంసాక్షి)**
కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇంటింటికి సన్న బియ్యం అందజేస్తుందని జిన్నారం మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మంగళవారం మండలంలోని ఉట్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఊట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల మహేందర్ రెడ్డి, తాజా మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్ ,మాజీ సర్పంచ్ జింకల శివరాజ్, మాజీ సర్పంచ్ గోవిందరాజు, మాజీ ఉపసర్పంచ్ జింకల రవీందర్, ఊట్ల గ్రామ యూత్ ప్రెసిడెంట్ జింకల మధు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పూజరి రాజు మత్స్యశాఖ అధ్యక్షులు సుంకరబోయిన మహేష్, ఉట్ల గ్రామ గుడి చైర్మన్ యాదగిరి, గ్రామ పెద్ద జంగిర్ రెడ్డి భూషిగారి బిక్షపతి నీరుడి సాయి కుమార్, పాండురయ్య పాల్గొన్నారు.

**పేదల కడుపు నింపేందుకు సన్న బియ్యం పంపిణీ**

**- శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**బెజ్జంకి,ఏప్రిల్01,(జనం సాక్షి):**
పేదల కడుపు నింపేందుకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు మానకొండూరు శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో సన్నబియ్యం పంపిణీని ఎమ్మెల్యే సత్యనారాయణ ప్రారంభించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,మండల అధ్యక్షులు ముక్కిసరత్నాకర్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ,ఏఎంసి వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి,టెంపుల్ చైర్మన్ జిల్లా ప్రభాకర్,టౌన్ ప్రెసిడెంట్ బండిపెల్లి రాజు,పులి సంతోష్, అక్కరవేని పోచయ్య ,బండి వేణు,మాజీ సర్పంచ్ రావుల నరసయ్య,రోడ్డ మల్లేశం,బైర సంతోష్, లింగాల శ్రీనివాస్,సంజీవరెడ్డి పాల్గొన్నారు.

**ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ**

**- ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్, ఏప్రిల్ 01 (జనం సాక్షి)**
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని 3వ వార్డులో మంగళవారం రేషన్ డీలర్ సత్యం సెట్ గారి రేషన్ షాప్‌లో తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి ఒక్క పేదవానికి ఒక్కికరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తామని ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. సోమవారం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసి పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మరోకసరి రుజువైందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్ , తాజా మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ దారం శంకర్ సెట్, హనుమాండ్లు, నర్సింలు, కౌన్సిలర్లు, డిప్యూటీ తాసిల్దార్ రాజు పటేల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాహేర్ అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ చౌహాన్, మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి, చౌక ధర దుకాణం డీలర్ సత్యం సెట్,నర్సింలు సెట్, మహిళలు పాల్గొన్నారు.

**సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం**

**సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి**

**హుస్నాబాద్, ఏప్రిల్ 01 (జనంసాక్షి)**
కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో సన్న బియ్యం పంపిణీ చేయడం పేదలకు వరంగా మారిందని సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో దేశంలో మొట్ట మొదటిసారిగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక తెలంగాణ రాష్ట్రము అని కొనియాడారు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు పలు వార్డుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గుర్రాల లింగారెడ్డి, బొలిశెట్టి శివయ్య, చిత్తారి పద్మ రవీందర్, బూరుగు కృష్ణస్వామి, కోమటి స్వర్ణలత సత్యనారాయణ, వల్లపు రాజు, పున్న లావణ్య సది, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిఖ్య నాయక్, పిల్లి తిరుపతి, బోనగిరి రజిత, నాయిని రజిత, దండి లక్ష్మి, సావుల రాజయ్య, బోయిని కమలమ్మ,విద్యాసాగర్, నగేష్, విక్రమ్, సావుల వెంకటస్వామి, బోజురాజు పాల్గొన్నారు.



హుస్నాబాద్ పట్టణంలో...

**మానవపాడు రేషన్ షాపుల్లో బియ్యం పంపిణీ**

**మానవపాడు ఏప్రిల్ 01 (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టినా రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్, సూచన మేరకు.. సన్న బియ్యం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. సందర్భంగా..మంగళవారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు సన్న బియ్యం కార్యక్రమంలో ప్రారంభించినది పేద ప్రజలకు సన్నబియ కార్యక్రమం ప్రారంభించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి మరియు మంత్రివర్యులకు ప్రతి ఒక్కరికి యూత్ కాంగ్రెస్ తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్న జోగులాంబ గద్వాల జిల్లా లో మానవపాడు మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమం ను కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగినది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యు శేఖర్, యు మల్లేష్, జగ్గుల పండుకుర శీను, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పురుషోత్తం, మైనార్టీ నాయకులు మాలిక్ భాష, జె వెంకటరాముడు, చేన్నిపాడు నాగన్న, పెద్దందలపాడు నరసింహ, డీలర్ ప్రభాకర్, కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మానవపాడులో...

# విద్యా వ్యవస్థను కూని చేస్తున్న ప్రభుత్వం

- నియంత పాలనగా కాంగ్రెస్
- అరెస్ట్ చేసిన బిజెపి నాయకులను వెంటనే విడుదల చెయ్యాలి
- హెచ్‌సియూ భూముల వేలం ఆపాలి
- బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ



**వనపర్తి బ్యూరో, ఏప్రిల్ 01 (జనంసాక్షి)**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్‌సియూ 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేయడాన్ని వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ తీవ్రంగా ఖండించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో తొమ్మిదవ నిజాం పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. గతంలో అనేక సార్లు ప్రభుత్వం భూ వేలాలను ప్రత్యక్షంగా వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఏ కారణం చేత యూనివర్సిటీ భూములను వేలం వేస్తున్నారని విమర్శించారు. దేవాలయాల లాంటి విద్యా సంస్థలను అభివృద్ధి చేయడం కాకుండా,వేలం వేస్తూ విద్యా వ్యవస్థను కూని చేస్తున్నారని అన్నారు. యూనివర్సిటీ భూములను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్న విద్యార్థులపై రేవంత్ రెడ్డి పోలీసులను పెట్టి అరెస్ట్ లు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.
అసెంబ్లీ సాక్షిగా శ్రీధర్ బాబు యూనివర్సిటీలో ఒక్క ఇంచ్ కూడా అమ్మమని చెప్పిన వెంటనే రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకోవడం వెనక మతలబ్ ఏంటని ప్రశ్నించారు. వెంటనే యూనివర్సిటీ భూ వేలాన్ని ఆపి వేయాలని లేదంటే బిజెపి ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యం చేసి యూనివర్సిటీ భూములను కాపాడుకునేందుకు అనేక ఉద్యమాలు చేపడుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అరెస్ట్ చేసిన విద్యార్థులను బిజెపి నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్,వనపర్తి పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ పెద్దమందడి మండల అధ్యక్షుడు ముపూరి చిన్నయ్య పాల్గొన్నారు.

# దేవతల నామస్మరణతో మార్మోగిన హుస్సేన్ నగర్



**5న్యాల్ కల్, ఏప్రిల్ 01, (జనం సాక్షి) :**
తెలంగాణ – కర్ణాటక సరిహద్దు, మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామం దేవి, దేవతల నమస్కరణలతో మార్మోగింది. ఈనెల 6న శ్రీ రామనవమి, 7న పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని శ్రీ రామ మందిరంలో మంగళవారం రెండవ రోజు సప్తహా కార్యక్రమం కొనసాగింది. మహారాష్ట్ర, పండరీ పూర్‌లోని శ్రీ పాండురంగ విఠలేశ్వర క్షేత్రానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు శ్రీ అంబాదాస్ మహారాజ్, శంభు మహారాజ్ లు సప్తహా కార్యక్రమంలో పాల్గొని భక్తులకు మార్గ దర్శనం చేశారు. మార్చి 31న ప్రారంభమైన సప్తహా కార్యక్రమం ఎప్రిల్ 6న ముగియనుంది. వారం రోజుల పాటు రేయింబవళ్లు కొనసాగే సప్తహా కార్యక్రమానికి స్థానిక భక్తులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు, బీదర్ పట్టణ సమీపంలోని పలు గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు.
కార్యక్రమంలో భక్తులు బాలాజీ రావు చిద్రే, ప్రహ్లాద రావు చిద్రే, ఏక్ నాథ్ రావ్ హల్లాలె, పాండు రంగారావు పాటిల్, పండరి రావు, కాశీనాథ్, మధు పాటిల్, వెంకట్రావు, దత్తు పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి మల్లన్న దేవస్థాన భూములు కాపాడేందుకే పిల్

**ఆలయ భూములు కాపాడేందుకు అన్ని వర్గాలు కలసి రావాలి : సీపీఎం**



**కొమురవెల్లి, ఏప్రిల్ 01 (జనంసాక్షి)**
మల్లన్న దేవస్థాన భూములు కాపాడేందుకే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలు చేసినట్టు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి తెలిపారు. కొమురవెల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి తాడూరి రవీందర్ తో కలిసి విలేకరుల సమావేశంలో చెట్టిపల్లి సత్తి రెడ్డి మాట్లాడారు. సర్వే నెంబర్ 201,208,230 ఐదు ఎకరాల 19 గుంటల భూమి మహాదేవుని మల్లయ్య మరియు మహాదేవుని సాంబయ్య 1983 దేవస్థానం కి అమ్మినారు దాని యొక్క డాక్యుమెంట్ 397/1983, సర్వే నెంబర్ 2018,2019 లలో ఐదు ఎకరాల 20గుంటల భూమిని మహాదేవుని నాగమల్లయ్యతో పాటు మరో ఆరుగురు 1992 లో డాక్యుమెంట్ నంబర్ 23/1992 ఇంత ఆధారాలతో సహా ఉన్నకుండా భూమి మాదే అని కబ్జాలు చేయడం ఏంటని మల్లన్న దేవస్థాన భూములు కాపాడడంలో గతంలో ఉన్న ఆలయ ఈవో బాలాజీ నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ప్రత్యర్థి వక్తికి సహాయ సహకారాలు అందించాడు. బాలాజీ ఈవోగా ఉన్న మూడు సంవత్సరాల పాటు ఆలయం తరఫున న్యాయపోరాటం చేయకుండా మహాదేవుని శ్రీనివాస్ ప్రభావితం చేస్తున్నారని ఆలయ భూములు కోల్పోయే విధంగ ఎండోమెంట్ కేసుకు హాజరు కాకుండా, వాదనలు వినిపించకుండా కట్టడి చేస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే ఆలయ ప్రాంగణంలో ఉన్న భూములన్నీ కోల్పోయే ప్రమాదం ఉంది. గతంలో ఆలయ నిధులతోనే కొన్న ఈ భూములు కోల్పోతే రానున్న రోజుల్లో భక్తుల రద్దీ పెరిగి తిప్పలు తప్పదు. ఇప్పటికే పార్కింగ్ సౌకర్యం లేక ప్రైవేటు భూముల్లో వాహనాలు నిలుస్తున్నాయి. ఈ ఆలయ భూములను రక్షించుకునేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, స్థానిక, మండల ప్రజానీకం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడిగా కృష్ణారెడ్డి, దాసరి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్వోసీ అందించిన ఎమ్మెల్యే



**శివ్వంపేట ఏప్రిల్ 1 జనంసాక్షి :**
మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన కట్టెల నాగమణికీ కొన్నాళ్ల నుంచి ఆరోగ్యం బాగాలేదు. ఆమె ఉన్నత వైద్యం కోసం ఎదురు చూస్తుంది. అయితే మాజీ జెడ్పిటిసి పబ్బా మహేశ్ గుప్తా సహకారంతో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి రెడ్డి ప్రోత్సహం తో ప్రభుత్వం నుంచి మంజూరైన లక్ష రూపాయల ఎల్వోసీ నీ బాధిత మహిళ కుటుంబ సభ్యులకు మంగళవారం ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్, కట్టెల చంద్రం, కట్టెల శంకు, కట్టెల లావణ్య, కట్టెల శ్యామల తదితరులు ఉన్నారు.

# సన్న బియ్యం ఇచ్చేది కేంద్రం

**- బిజెపి మండల అధ్యక్షులు కావలి ఐలేష్**



**జిన్నారం ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న సన్న బియ్యం మేమే ఇస్తున్నామని కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెబుతుందని సన్న బియ్యం ఇస్తున్నది కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అని గుమ్మడిదల బిజెపి మండల అధ్యక్షుడు కావలి ఐలేష్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రేషన్ షాప్‌ల ద్వారా తెలంగాణలో అందిస్తున్న సన్న బియ్యం ఖర్చు అంత కేంద్రమే భరిస్తుందనిన్నారు.
కేంద్రం కిలో బియానికి కేంద్రం రూ, 40 చెల్లిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది కిలోకు పది రూపాయలు మాత్రమే అని అన్నారు. ఇకనైనా రేషన్ కార్డు పై ప్రధానమంత్రి మోడీ ఫోటో పెట్టాలని గుమ్మడిదల మండల అధ్యక్షుడు కావలి ఐలేష్ ప్రభుత్వమును డిమాండ్ చేశాడు.

# స్మశానవాటిక నిర్మాణము చేపట్టాలి

**- గొర్ల సాంబరాజు యాదవ్**

**హుస్నాబాద్, ఏప్రిల్01(జనంసాక్షి) :** హుస్నాబాద్ ఆరేపల్లి, పల్లె చెరువు సమీపములో స్మశానవాటిక నిర్మాణము చేపట్టాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బహుజన సమాజపార్టీ హుస్నా బాద్ పట్టన అధ్యక్షుడు గొర్ల సాంబరాజు యాదవ్ వినతి పత్రం అందజేశారు.ఆరేపల్లి ప్రజలు స్మశానవాటికలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పల్లె చెరువు సమీపములో పరంపోగు భూమిలో స్మశానవాటిక నిర్మాణము చేపట్టాలని కోరారు.



## అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం పంపిణీ



**వీపనగండ్ల ఏప్రిల్ 2 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రాలలో గ్రామ హెల్త్ న్యూట్రిషన్ డే సందర్భంగా మంగళవారం గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు ఎతం చిట్టెమ్మ. కార్యదర్శి ముంత అలివేల,మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఎదుగుదల కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న గుడ్లు. బాలామృతం చిన్నారుల తల్లులకు పంపిణీ పంపిణీ చేశారు. ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల వరకు వయసు ఉన్న పిల్లల కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న అని అన్నారు. ఐదు సంవత్సరాల వయసులోపు ఉన్న పిల్లలకు ఎత్తు, బరువులు పరీక్షించడం జరిగిందని, తక్కువ బరువులు ఉన్న పిల్లలను గుర్తించి సరియైన ఆహార పోషణ ఇవ్వడం జరుగుతుందని కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడి ఉపాధ్యాయులు సుగుణ బాయ్, ఎల్లమ్మ, మహేశ్వరి, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయమ్మలు లచ్చుమ్మ, నీరజ,పలువురు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## 29 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 1 (జనం సాక్షి)**
నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జలాల్పూర్ గ్రామానికి చెందిన తెలుగు హనుమంతు అనే వ్యక్తి చుట్టుపక్కల గ్రామాల నుండి రేషన్ బియ్యం సేకరించి మంగళవారం బొలెరో వాహనంలో 29 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కర్ణాటకకు తరలిస్తుంటే జలాల్పూర్ బస్టాండ్ దగ్గర టాస్క్ ఫోర్స్, నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి పట్టుకోవడం జరిగిందన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ తరలించి సివిల్ సప్లై డిటి కళాప్ప పంచనామానంతరం తెలుగు హనుమంతుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## రాజీవ్ యువ వికాసంకు దరఖాస్తు చేసుకోవాలి

**నంగునూరు ఏప్రిల్ 1 జనం సాక్షి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో లక్ష్మప్ప తెలిపారు. దరఖాస్తుచేసుకుంటూకావలసిన డాక్యుమెంట్లు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయం సర్టిఫికేట్, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జారీ చేసిన కులం సర్టిఫికేట్, ట్రాన్స్పోర్టేషన్ కొరకు పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకముల కొరకు పట్టాదార్ పాస్ పుస్తకం, వికలాంగుల కొరకు సదరన్ సర్టిఫికెట్, పాస్పోర్టు సైజు ఫోటోలు.జత చేయాలని పేర్కొన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులను ప్రదానం

**మల్దకల్ ఏప్రిల్ 1(జనంసాక్షి)**
గద్వాలనియోజకవర్గం గట్టు మండలం గొర్లఖాన్దొడ్డి గ్రామంలో శ్రీతిక్క తాత జాతరఉగాదిపర్వదినం పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి బాస్ శ్యామల హనుమంతు నాయుడు హాజరై, గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు.అంతక ముందుబాసు శ్యామలను గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# త్వరలో రిపోర్టర్లకు ఉచిత హెల్త్ క్యాంపు

**– టియూ డబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్**





**నాగర్‌కర్నూల్ బ్యూరో, ఏప్రిల్ 1(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో త్వరలోనే జర్నలిస్టులకు అందరికీ ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించనున్నట్లు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాది మధు గౌడ్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సగర సంఘం కార్యాలయంలో టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోలీ సుదర్శన్ రెడ్డి, ముడావత్ రాములు నాయక్ అధ్యక్షతన జరిగిన యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు అనునిత్యం వార్త సేకరణలో పడి వారి ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేసుకోకూడదని అన్నారు. త్వరలోనే జిల్లా కేంద్రంలో నిర్వహించే ఉచిత హెల్త్ క్యాంపును జిల్లాలోని ప్రతి జర్నలిస్టు కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ ఉచిత క్యాంపు మెడికవర్ హాస్పిటల్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొగ్గులపల్లి రాంరెడ్డి,కంచర్ల శ్యాంసుందర్,నాగర్ కర్నూల్ తాలూకా అధ్యక్షులు సందు యాదగిరి,ప్రధాన కార్యదర్శి సాయిలు, కోశాధికారి అల్లం పల్లి రమేష్ బాబు, కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు రాజేందర్, ఉపాధ్యక్షులు సురేష్, అచ్చంపేట తాలూకా ఉపాధ్యక్షులు ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, సీనియర్ నాయకులు పుట్టపాగ వెంకట స్వామి, కొండ కింది మాధవరెడ్డి, హకీమ్ కిషోర్, పంగిడి చెరువు వెంకటస్వామి, ధర్వేష్, రాం బాబు, రవి,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన టియు డబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి**



నాగర్ కర్నూల్ జిల్లా ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ ఎస్ఎస్ బాబు కుమారుడు యోగి వర్మ ఇటీవల హైదరాబాదులో బ్రేయిన్ స్ట్రోక్‌తో అకస్మాత్తుగా మరణించడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయారు. మంగళవారం టి యు డబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోలీ సుదర్శన్ రెడ్డి, మూడావత్ రాములు నాయక్, సీనియర్ నాయకులు పలుస విజయ్ కుమార్ గౌడ్, పుట్టపాగ వెంకటస్వామి, కందికొండ మోహన్, కొండ కింది మాధవరెడ్డి,హకీం కిషోర్, తిప్పర్తి విజయ్, కంచర్ల శ్యాంసుందర్, రాంరెడ్డి, దస్తగిరి, దర్వేష్,సందు యాదగిరి, సాయిలు సాగర్,గందం ప్రసాద్, రాంబాబు, అల్లంపల్లి రమేష్, సహదేవుడు, వెంకట్ రెడ్డి, ధశరథం తదితరులు ఎస్ఎస్ బాబు ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ ఎదిగిన కుమారుడు చనిపోవడం మీ కుటుంబానికి తీరని లోటని, జరిగిన దానికి చింతించకుండా అధైర్య పడొద్దని మనోధైర్యంతో ఉండాలని కుటుంబాన్ని బాగా చూసుకోవాలని ధైర్యం చెప్పారు.

## జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు శశిరేఖ



**మక్తల్, ఏప్రిల్ 01 (జనంసాక్షి)**
వరంగల్ జిల్లా గీసుకొండ లో గత జనవరి 9 నుండి 11 వరకు జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల ఖోఖో పోటీలలో మక్తల్ మండలం కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శశిరేఖ పాల్గొని జాతీయస్థాయి సీనియర్ ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్య, పిడి బి. రూప ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయి సీనియర్ ఖోఖో పోటీలకు ఎంపికైన శశిరేఖ ఈ నెల 2 నుండి 5 వరకు ఒడిశా రాష్ట్రం పూరిలో జరుగు జాతీయ స్థాయి మహిళల ఖోఖో పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున ఆడుతుందని పాఠశాల పిడి బి. రూప తెలిపారు. శశిరేఖ ఇంతకుముందు కూడా మూడు జాతీయస్థాయి ఖోఖో పోటీలలో పాల్గొని ప్రశంసా పత్రాలు అందుకున్నదని పిడి బి. రూప తెలిపారు. పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్య మాట్లాడుతూ మా పాఠశాల పిడి బి.రూప జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు టెక్నికల్ అఫీషియల్‌గా, మా విద్యార్థిని శశిరేఖ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్త పరుస్తూ, మా పాఠశాల కీర్తి ప్రతిష్టలు పెంచినందుకు వారిని అభినందించారు.
జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన శశిరేఖను అందుకు కృషిచేసిన పిడి,బి.రూపను పాఠశాల జిహెచ్ఎం జి. వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామ పెద్దలు అభినందించారు.

## మహనీయుల జయంతి ఉత్సవాల జాతరను విజయంతం చేయాలి



**బిజినేపల్లి ఏప్రిల్ 1 జనం సాక్షి**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఈ నెల 26వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నట్లు అట్టి ఉత్సవా లను విజయవంతం చేయాలని బిఎస్పి మండల అధ్యక్షులు పానుగంటి రామచందర్ కోరారు. మంగళవారం మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో మహనీయుల జయంతి ఉత్సవాలకు జాతర సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. 26న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవాల జాతరలి సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం బీఎస్పీ నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జి బండి పృథ్వీరాజ్ మాట్లాడారు. బిజెపి,బిఆర్ఎస్ కాంగ్రెస్, పార్టీలు ఒకటే ఎజెండాతో పని చేస్తాయని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి హర్ష ముదిరాజ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మడుపు నాగేష్ అసెంబ్లీ అధ్యక్షులు కళ్యాణ్, బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, బోనాసి భాస్కర్ గ్రామ అధ్యక్షులు రాము, బాలరాజు, నాగరాజు పులేందర్, కుందేటి రాము, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టచర్యలు

### రాంగోపాల్ శెట్టిని అభినందించిన బిఎస్ఐ అశోక్ బాబు



**మాగనూర్, ఏప్రిల్ 1, (జనం సాక్షి):** మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ ప్రధాన రహదారి పై రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై అశోక్ బాబు తెలిపారు. జాతీయ రహదారి 167 పై 11 నూతన బ్యారికే ట్స్ ని ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్య లు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల కేంద్రంలోని వాసవి జనరల్ స్టోర్ యజమాని రాంగో పాల్ శెట్టి సహకారంతో పోలీస్ స్టేషన్ పరిధిలో 6భారీ కేట్స్ ని, జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి 5 బారికేట్స్ ని పంపించడం జరిగిందని అన్నారు. మొత్తం 11 భారీ కేట్స్ ని నల్ల గట్టు మారెమ్మ ప్రధాన రహదారిపై, బస్టాండ్ దగ్గర, పోలీస్ స్టేషన్ ముందర బ్యారికెట్స్ ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివార ణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మాగనూరు కి చెందిన రాంగోపాల్ శెట్టి సహకారంతో సుమారు 70 వేల రూపాయలతో 06 నూతన బారికెట్స్ నీ ఏర్పా టు చేయించి పోలీస్ వారికి అందించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించి నందుకు ఎస్ఐ రాంగోపాల్ శెట్టిని అభినందించారు. ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**మద్దూరు ఏప్రిల్ 1(జనంసాక్షి)**
మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా బూనీడు వాగు నుంచి మంగళవారం మధ్యాహ్నం మూడున్నర గంటలకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ పోలీసులను చూసి పారిపోగా అట్టి ఇసుక ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమాని మొగలప్ప పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై అన్నారు.

# ఎల్ఓసి అందజేత



**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 1 (జనం సాక్షి)**
శ్రీరంగాపురం అంబేద్కర్ కాలినీకి చెందిన కేశపాగ బొజ్జన్న గారి పెద్ద కుమారుడు కే.రంగస్వామి వైద్యంకు రూ. 2లక్షల ఎల్.ఓ.సీని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నా రెడ్డి కృషితో వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నేతలు సోమవారం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇవ్వగా వారు రంగస్వామిని వనపర్తిలో పరా మార్శించి, ఎల్. ఓ.సీ ఆర్డర్ కాపీని అందించి వారు త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిసిసి అధ్యక్షులు, శ్రీరంగాపురం మాజీ జెడ్పీటీసి రాజేంద్ర ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోట్ల రవి, సోషల్ మీడియా కన్వీనర్ బి. రాజు, శ్రీరంగాపురం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. రాములు యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచందర్, శ్రీ రంగాపురం టౌన్ ఉపాధ్యక్షులు రామరాజు,మాజీ వార్డ్ మెంబర్ మద్దిలేటి,నాయకులు బహుజన రమేష్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఆగ్నివీర్‌లను సన్మానించిన తోటి మిత్రులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 1(జనం సాక్షి):** నారాయణపేట మండలం అభంగపూర్ గ్రామానికి చెందిన కే లక్ష్మీకాంత్, ఎండి రహిమాన్ పాషా ఇద్దరు ఆర్మీ సెలెక్ట్ కావడంతో మంగళవారం తోటి మిత్రులు ఘనంగా సన్మానిం చారు. ఎల్లమ్మ కాలనీ వాసులు గ్రామ ప్రజలు వారి మిత్రులు ఆనందిస్తూ వారిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. దేశ సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని ఆగ్నివిర్‌లు లక్ష్మీకాంత్, రహమాన్‌లు పేర్కొన్నారు. గ్రామంలో చాలామంది యువ కులు కూడా తమ తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉద్యోగ అవకాశాలు కల్పించుకోవాలని అందులో ముఖ్యంగా ఆర్మీకి సెలక్ట్ కావడం అదృష్టంగా భావించాలని అన్నారు. వారి మిత్రులు కాలనీవాసులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ప్రత్యేక వేసవికాల శిబిరం

**- సేవా కార్యక్రమంలో పాల్గొనడం వలన వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుంది**
**- ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాములు**
**బిజినేపల్లి ఏప్రిల్ 1 జనం సాక్షి**
శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల అటానమస్ ఎన్ఎస్-ఎస్ యూనిట్ వన్, యూనిట్ టు ఆధ్వర్యంలో ఏడు రోజుల ప్రత్యేక వేసవికాల శిబిరం నిర్వహణ కోసం బిజినపల్లి మంగనూరు గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ బీసీ వార్డును యూనిట్ టు ఎస్సీ వార్డును ఎంపిక చేసుకున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాములు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఇలాంటి సేవా కార్యక్రమంలో పాల్గొనడం వలన వారికి వ్యక్తిత్వ వికాసం పెంపొంద డంతో పాటు సామాజిక బాధ్యత అలవడి ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వి చంద్రశేఖర్ ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సి నాగరాజు ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం అధికారి డి శివ అధ్యాపకులు బి వెంకటేష్ మనోజ్ కుమార్ గ్రామ యువకులు పాల్గొన్నారు.



# రక్తదాన శిబిరం విజయవంతం



**శ్రీరంగాపూర్, ఏప్రిల్ 1 (జనం సాక్షి)**
శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం 40వ వార్షికోత్సవ సందర్భంగా మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతుల సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కేశపాగ రాజేష్ ఆధ్వర్యంలో సంఘం వ్యవస్థాపకులు కీర్తిశేషులు దేవుని చంద్రయ్య డీఎఫ్ఓ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఉమ్మడి శ్రీరంగాపూర్ పెబ్బేరు మండలాలలో, ఉమ్మడి జిల్లాలలో అంబేద్కర్ యువజన సంఘాలను స్థాపించిన మహోన్నత వ్యక్తి విద్యా ద్వారానే మనిషి జీవితంలో మార్పు రాగలరని గ్రహించి ఎంతోమందికి విద్య పైన అభివృద్ధి పైన అవగాహన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరిచిన జ్ఞాన యోధులు,కీర్తిశేషులు దేవని చంద్రయ్య డీఎఫ్ఓ జన్మదినం పురస్కరించుకొని, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు సంస్థ ఆధ్వర్యంలో 40 మందితో డోనర్స్‌తో మెగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ఇంత పెద్ద మొత్తంలో బ్లడ్ డొనేట్ చేయడంతో బ్లడ్ సేకరణకు విచ్చేసిన హాస్పటల్ సిబ్బంది ఎంతో ఆనందం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ మాజీ అధ్యక్షులు గూడెం బీచుపల్లి, జై బుచ్చన్న, జై కురుమూర్తి, కాలనీ ఉద్యోగస్తులు సంఘ కమిటీ సభ్యులు, కాలనీవాసులు యువకులు ఇట్టి కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు అతిథులుగా హాజరయ్యారు. మాజీ ఎంపిటిసి గూడెం ఎల్లస్వామి, మాజీ జెడ్పిటిసి యం రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపీపీ. పృథ్విరాజ్, కంబలాపూర్ మాజీ ఎంపిటిసి ఎల్ల స్వామి, గ్రామ యువకులు గంగాధర్ యాదవ్, సతీష్ యాదవ్, మీడియా మిత్రులు కిట్టు స్వామి, రంగస్వామి, వివిధ గ్రామాలకు చెందిన అంబేద్కర్ యువజన సంఘ నాయకులు హాజరయ్యారు.

# పేదోడికి ఇచ్చింది..ఇచ్చే కాంగ్రెస్సే..

◆ సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే

**మక్తల్, ఏప్రిల్ 1 (జనంసాక్షి)**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ లో భాగంగా మంగళవారం మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రారంభించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటి వరకు పేదోడికి ఏమైనా చేశాయి అంటే అది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గతంలో రోటీ కపడా ,మఖాన్, గరిభీ హటావో, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశామని అన్నారు. అలాగే పంగ రోజుల్లో మాత్రం సన్న బియ్యం తినే పేదోడు.. ఇకమీదట ప్రతి రోజు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో ఎంతో ఖర్చుతో కూడుకున్న, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేసిన తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ ఎనుమల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికు మక్తల్ నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ బోయ రవికుమార్, చంద్రకాంత్ గౌడ్, కోళ్ళ వెంకటేష్, తహసిల్దార్ సతీష్ కుమార్, రేషన్ డీలర్లు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## రేషన్ షాప్‌లలో సన్న బియ్యం పంపిణి షురూ

**కోహెడ ఏప్రిల్ 01, (జనం సాక్షి):**


మండల కేంద్రంతో పాటు మండలంలోని నకేరకొమ్ముల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం తెల్ల రేషన్ కార్డు ఉన్న వినియోగదారులకు సన్న బియ్యం పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నకేరకొమ్ముల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకరి సారయ్య, మాజీ అధ్యక్షుడు దొంగల సంజీవరెడ్డి,మాజీ సర్పంచ్ వెల్దండి సతీష్ ,మాజీ ఉపసర్పంచ్ రాణా ప్రతాప్ సింగ్, గ్రామ డీలర్ బుర్ర రాజేందర్ ,సీనియర్ కార్యకర్తలు బుర్ర కొమురెల్లి, కాగితా రామదాస్, బుర్ర ఎర్ర మల్లయ్య, బొల్లి సంపత్ ఈ సందర్భంగా ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి సన్న బియ్యం పంపిణి చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.


## అత్యాచార దుండగులను కఠినంగా శిక్షించాలి

**- సిపిఐ జిల్లా సమితి సభ్యులు డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు**

**చారకొండ, ఏప్రిల్ 1(జనంసాక్షి)**

ఆంజనేయస్వామి దర్శనం కోసం వచ్చిన మహిళ పై ఎనిమిది మంది అత్యాచారానికి పాల్పడిన గ్యాంగ్ రేపిస్టులను ఎంతటి వారైనా వదిలిపెట్టకుండా అరెస్టు చేసి చట్టపరంగా వారిని కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు . శనివారం భూత్పూర్ మండలం తాటికొండ గ్రామానికి చెందిన వివాహిత మహిళ పవిత్ర స్థలమైన ఊరుకొండ పేటకు దైవ దర్శనానికి వస్తే 8 మంది పోకిరీలు ఆమెపై ఆత్యా చారనికి పాల్పడటం దారుణమని అన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్న ఆ చట్టాలు అమలు చేయకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఏసారపు అశోక్ గౌడ్, నాయకులు జెల్ల బాలయ్య, బొల్లంపల్లి సత్యంనారి, రాజునాయక్, మెగిళ్ళ శ్రీను , కొమ్ము బారీం, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.






## బంజారా పాస్టర్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం

**శివ్వంపేట ఏప్రిల్ 1 జనంసాక్షి:**

తెలంగాణ రాష్ట్ర బంజారా పాస్టర్ ఫెలోషిప్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం నిజామాబాద్ జిల్లాలో ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు బానోతు తిమోతి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యవర్గం ఎన్నికలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన బంజారా ఫెలోషిప్ పాస్టర్స్ అందరూ సమావేశమై ఈ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. మెదక్ జిల్లా శివంపేట మండలం సీతారాం తాండ గ్రామపంచాయతీకి చెందిన బానోత్ తిమోతి నాయక్ సేవాలను గుర్తించిన బంజారా రాష్ట్ర నాయకులు, ఆయనను తెలంగాణ రాష్ట్ర బంజారా పాస్టర్ ఫెలోషిప్ రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు కమిటీ వివరాలు రాష్ట్ర అధ్యక్షుడిగా అధ్యక్షుడు పాస్టర్ బానోత్ తిమోతి నాయక్, ఉపాధ్యక్షుడిగా పాస్టర్ హెబల్, కార్యదర్శిగా పాస్టర్ బి. దావీద్, జాయింట్ సెక్రెటరీగా శ్రీనివాస్ నాయక్, కోశాధికారులుగా బ్రదర్ సర్దార్, జాన్, సలహాదారుడిగా కోటేశ్వరరావులతోపాటు మరో 12 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన తిమోతి నాయక్ మాట్లాడుతూ నాపై విశ్వాసంతో రాష్ట్ర అధ్యక్షుడిగా తనను ఎన్నుకున్నందుకు బంజారా నాయకులకు పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తునన్నారు. బంజారా పాస్టర్ల అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా, చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**మక్తల్, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :**

మండలంలోని చిట్యాల గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సిసి రోడ్డు, డ్రైనేజ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కృషితో తమ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ యంపిటిసి రామలింగప్ప, కాంగ్రెస్ నాయకులు యం అశోక్ కుమార్, బీజేపీ నాయకులు లక్ష్మయ్య, మాజీ యంపి టిసి మారుతీ గౌడ్, నైరు, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కంచెలో పడి గొర్రెల కాపరి మృతి

**అచ్చంపేట ఏప్రిల్ 1 జనం సాక్షి**

మండల పరిధిలోని గణపూర్ గ్రామానికి చెందిన ఇస్లావత్ వెంకన్న ఏర్పాటు చేసిన విద్యుత్ కంచెలో పడి గొర్రెల కాపరి మృతి చెందిన ఘటన మంగళవారం వారం చోటుచేసుకుంది. మండల విద్యుత్ ఎఈ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా చందంపేట మండలం కొన్ని రోజుల నుండి ఘణపూర్ గ్రామ శివారు లో గొర్ల మందను ఉంచి మేపుతున్నాడు. గ్రామానికి చెందిన ఇస్లావత్ వెంకన్న పొలము వైపు గొర్లు పరుగేత్తుకొని వెళ్లగా వాటిని అనుసరిస్తూ చకెల్లి వెంకటయ్య పల్లి చేనుకు వెంకన్న ఏర్పాటు చేసిన విద్యుత్ కంచెలో ప్రమాద వశత్తు గొర్ల కాపరి వెంకటయ్య పడి మృతి చెందినట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై సిద్దాపూర్ ఎస్ఐ పవన్ కుమార్‌ను వివరణ కోరగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాట్లు తెలిపారు.

# హెచ్‌సియు భూములపై ప్రభుత్వం వెనక్కి తగ్గాలి





మక్తల్, ఏప్రిల్ 01 (జనంసాక్షి)

సెంట్రల్ యూనివర్సిటీ భూములపై ప్రభుత్వం తక్షణమే వెనక్కి తగ్గాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు పీకే.నరసింహ ఆరోపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం నిర్ణయన్ని మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కుర్వ లింగం రాజగౌడ్, బ్యాటరీ రాజు తదితరులు పాల్గొన్నారు.

**హెచ్‌సియు భూముల జోలికి వెల్లొద్దు : బిజెపిఎం**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మార్చి 1 (జనం సాక్షి):**

హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికి ప్రభుత్వం వెళ్ళొద్దని నారాయణపేట పట్టణ బిజెపిఎం అధ్యక్షుడు జాజాపూర్ మణిశంకర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. హెచ్‌సియులోని 400 ఎకరాల భూమినీ అత్యంత క్రూరంగా లాక్కుంటు ప్రకృతి బీభత్సాన్ని సృష్టిస్తున్న రేవంత్ సర్కారు వైఖరి మారాలని అన్నారు. యూని వర్సిటీ విద్యార్థులపై ఏకపక్ష ధోరణితో పోలీసుల జులుంను తీవ్రంగా ఖండించారు. జీవవైవిధ్యమైన వృక్ష జాతులు, పక్షిజాతులు, జింకలు, నెమళ్ళు, సహజ సిద్ధంగా ఏర్పడిన కుంటలు చెరువులు కలిగిన యూనివ ర్సిటీ భూములను దౌర్జన్యంగా అన్యాక్రాంతం చేస్తున్నారని, ఈ ప్రకృతిపై రేవంత్ సర్కార్ దౌర్జన్యానికి తగిన మూల్యం చెల్లించుకుం టారని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన జీవోను వెంటనే వెనక్కి తీసుకోకపోతే బీజేవైఎం ఆధ్వర్యంలో ఉద్య మాన్ని ఉధృతం చేస్తామన్నారు. రేవంత్ రెడ్డి కనుసన్నల్లో పనిచేస్తున్న పోలీసులు అరెస్టు చేసిన యూనివర్సిటీ విద్యార్థులను వెంటనే బేషరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



సిపిఎం నేతల అరెస్ట్

**వీపనగండ్ల, ఏప్రిల్ 2 (జనం సాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ విశ్వవిద్యాలయానికి చెందిన 400 ఎకరాలు భూమిని అమ్మడాని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వమని చెప్పుకుంటూ విశ్వవిద్యాల యానికి సంబంధించిన భూములను అమ్మి ఆదాయాన్ని సమకూర్చుకోవడం ఆలోచన తప్పు అని అన్నారు. సిపిఎం మండల నాయకులు సిహెచ్ వెంకట య్య, జక్కుల ఆశన్న, నక్క ఈశ్వర్, నవీన్ తదితర కార్యకర్తలను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**రేవల్లి, ఏప్రిల్ 1 (జనంసాక్షి)**



మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన మిద్దె ఆంజనేయులు (35), రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ సోమవారం మరణించాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మిద్దె ఆంజనేయులు నాగర్ కర్నూలు మండలంలోని దేశ ఇటిక్యాల గ్రామంలో తన బంధువుల అంత్యక్రియలకు వెళ్ళి, తిరిగి సాయ ంత్రం అంత్యక్రియలు పూర్తి అయిన తర్వాత ద్విచక్ర వాహనంపై వస్తుండగా, ముందుగా వెళుతున్న ఆటోకు ఢీకొన్నాడు. వెంటనే అతని నాగర్ కర్నూల్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ వెళ్లారు. చికిత్స పొందుతున్న అంజనేయులు సోమవారం మరణించాడు. ఆంజనేయులకు భార్యతో పాటు ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. ఆంజనేయులు కుటుంబ సభ్యులకు వివిధ పార్టీల నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. ఉమ్మడి మండలం సింగల్ విండో చైర్మన్ రఘు యాదవ్ ఆంజనేయులు మృతదేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట ప్రతాపరెడ్డి గ్రామస్తులు నాయకులు ఉన్నారు.

## గ్యాంగ్ రేప్ ఘటన దారుణం

బాధితురాలిని ప్రభుత్వం ఆదుకోవాలి

మాజీమంత్రి డా.చర్ల కోల లక్ష్మారెడ్డి

**ఉర్కొండ ఏప్రిల్ 01 (జనం సాక్షి) :**



మండలంలోని ఉరుకొండ పేటలో దైవదర్శనానికి వచ్చిన మహిళ పై సామూహిక సామూహిక అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నానని మాజీ మంత్రి బిఆర్ఎస్ మహబూబ్నగర్ అధ్యక్షులు డా.చెర్లకోల లక్ష్మారెడ్డి తెలియజేశారు. సందర్భంగా మాట్లాడుతూ నేర స్థలంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి కేసు పక్కాగా దర్యాప్తు చేయాలని పోలీసులను కోరారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితురాలిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## పోతంశెట్టిపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా గడ్డమీది శ్రీనివాస్

- ఏకగ్రీవంగా ఎన్నుకున్న ముదిరాజ్ సంఘం నాయకులు

**మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 1 (జనం సాక్షి):**



జిల్లాలోని కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పోతంశెట్టిపల్లి ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షుడిగా గడ్డమీది శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బోల స్వామి, కోశాధికారి గుండు శ్రీహరి, కార్యదర్శి రాగి కిష్టయ్య, సలహాదారులు గడ్డమీది రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే డైరెక్టర్లుగా బోల రాజు, పులబోయిన స్వామి, సదల ఎల్లం, సురేష్, లక్ష్మన్, సదాల శ్రవణ్ ఎన్నిక య్యారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గడ్డమీద శ్రీనివాస్ మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంతోషంగా ఉందంటూ తెలిపారు. నర్సింలు, గాండ్ల యాదగిరి, గడ్డమీది రాజు, బోల పెంటయ్య, బోల కిష్టయ్య, చిన్న పోచయ్య, మహేష్, నర్సింలు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద కుటుంబాలకు ఆర్థిక సహాయం



**కల్వకుర్తి ఏప్రిల్ 1(జనం సాక్షి)**

కల్వకుర్తి కల్వకుర్తి మున్సిపల్ పట్టణం సుభాష్ నగర్ కాలనీ బస్టాండ్ వెనకాల ఉన్న అప్నా బజార్, ఎమ్మెస్ సొల్యూషన్ కంప్యూటర్స్ సెల్స్,హార్డ్వేర్ షాపు నిన్న రాత్రి ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని రెండు షాపులు పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు 50 లక్షల మేర నష్టం వాటిల్లడంతో షాపు యజమానులు వారి కుటుంబ సభ్యులు లబోదిబోమం టున్నారు. మంగళవారం నాడు షాపు యజమానులు రఘు,రాకేష్ కుమార్ వద్దకు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ వెళ్లి పరామర్శించడంతో పాటు వారికి ప్రభుత్వం నుండి సహాయం అందేలా చూస్తానని తెలియజేశారు. అలగే కల్వకుర్తి పట్టణంలోని నిరుపేద ఆర్యవైశ్యులైనటువంటి వేముల ప్రభావతి,శివ వసంత స్వామి ఇంటి నిర్మాణం కోసం కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై క్రైస్తవ సంఘాలు శాంతి ర్యాలీ

**గద్వాల్ రూరల్ ఏప్రిల్ 1 (జనంసాక్షి)**




పాస్టర్ ప్రవీణ్ మృతిపై క్రైస్తవ సంఘాల శాంతి ర్యాలీ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ లో పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతిపై నిష్పక్షపాత విచారణ చేపట్టాలని క్రైస్తవ సంఘాలు మంగళవారం ఆయన అనుమానాస్పద మృతిని నిరసిస్తూ గద్వాలలో క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో ప్రధాన వీధుల గుండా శాంతి ర్యాలీ నిర్వహించారు.అనంతరం కలెక్టరేట్ కు చేరుకొని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాస్టర్ మృతిపై వస్తున్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఆ ప్రభుత్వంపై ఉందన్నారు.తెలుగు రాష్ట్రాలలో క్రైస్తవులకు రక్షణ కల్పించాలని ప్రవీణ్ పగడాల చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాం అని పేర్కొన్నారు.

## దుర్గమ్మ అమ్మవారికి బోనాలు



**చిన్న శంకరంపేట్ ఏప్రిల్ 1( జనం సాక్షి)**

ఉగాది ఉత్సవాల్లో చివరి రోజైన మంగళ వారం మండల కేంద్రంలో దుర్గమ్మ అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించారు. ఉదయం నుండే అమ్మవారికి బియ్యం పోయడం వంటి కార్యక్రమాలతో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం స్కూల్ విద్యార్థులు ఒగ్గు కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. భక్తులు గ్రామస్థులు అందరూ పాల్గొన్నారు.

# హైనా దాడిలో లేగ దూడల మృతి

- వారం రోజుల వ్యవధిలో రెండోసారి
- భయాందోళనల్లో రైతులు

**నంగునూరు ఏప్రిల్ 1 జనం సాక్షి :** నంగునూరు మండలం ముండ్రాయి గ్రామ శివారులో హైనా దాడిలో రెండు లేగ దూడలు మృతి చెందాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...గ్రామానికి చెందిన రైతు బొంగు మల్లేశం తన వ్యవసాయ బావి వద్ద చెట్టుకు లేగ దూడలను కట్టేసి వెళ్ళాడు. రాత్రి సమయంలో హైనా లేగ దూడలపై దాడి చేసింది. మంగళవారం ఉదయం మల్లేశం వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చూడగా లేగ దూడలు మృతి చెంది ఉన్నాయి. లేగ దూడల శరీరంపై గాయాలు అయ్యాయి వీటిని పరిశీలించగా హైనా దాడి చేసినట్లు గుర్తించి వెంటనే గ్రామస్థుల ద్వారా అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. స్థాని కుల సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకున్నారు. వారం రోజుల కిందట ఇదే గ్రామంలో బొంగు కనకయ్య అనే రైతు వ్యవసాయ వద్ద ఒక లేగదూడపై హైనా దాడి చేసి చంపి వేసింది. వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు హైనా దాడి చేసి లేక దూడలు చంపివేయడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ బావుల వద్ద లేగ దూడలపై వరుస దాడులు చేసి చంపి వేస్తున్న హైనాను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.



# సన్న బియ్యం పంపిణీ

**నాగల్గిద్ద ఏప్రిల్ 01(జనం సాక్షి)**

నాగల్ గిద్ద మండల పరిధిలోని ఏనక్ పల్లి గ్రామం లోని రేషన్ షాప్ లో తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి ఒక్క పేదవానికి ఒక్కొకరికి ప్రతి నెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తామని ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంగళవారం రోజు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు,మరియు ఏనక్ పల్లి గ్రామ ప్రజలు పెద్దలు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా కొమ్మూరి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 01:**

జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చిన్న కుమారుడు యువ నాయకులు కొమ్మూరి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలను చేర్యాల మండల పార్టీ, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం ఆధ్వర్యంలో సన్నబియ్యం పంపిణీ



**చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 01:** జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలు పెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం చేర్యాల మండలం వీరన్నపేట గ్రామంలో రేషన్ షాపు వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో వీరున్నపేట గ్రామ కాంగ్రెస్ పెద్దలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

## మహాస్వామి జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ నేతలు



**నాగిల్గిద్ద ఏప్రిల్ 1( జనం సాక్షి)**

సదాశివపేట మండలంలోని తంగడపల్లి జంగమయ్య గుట్టలో శివయోగి శివాచార్య మహా స్వామి జన్మదిన వేడుకలో నారాయణఖేడ్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొని మహాస్వామి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం కమాన్, గోశాల ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలలో ఖేడ్ నియోజకవర్గానికి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాలిపటేల్ శివకాంత్, నారాయణఖేడ్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సోఫీ రెహమాన్, మనూర్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమేష్ పాటిల్, నాగల్ గిద్ద మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బిరాదర్ సంతోష్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు సాయి దిగ్వాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి చరణ్, పాండు చారి, సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గజగట్లపల్లిలో వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**చిన్న శంకరంపేట ఏప్రిల్1( జనం సాక్షి)**

మండలంలోని గజగట్లపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పురోహితులు నేరెళ్ల భీష్మచారి పంతులు ఆధ్వర్యంలో రాఘవేందర్ పంతులు సతీ సమేతంగా కళ్యాణం చేశారు. మాజీ సర్పంచ్ మీనా రవీందర్ పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి పుస్తె మట్టలు అందజేశారు. దాతలతో సాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు.

# 8న పుస్తకావిష్కరణ సభ

**హాజరకానున్న ప్రముఖ సంపాదకులు కె. శ్రీనివాస్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌లు**

**సిద్దిపేట, ఏప్రిల్:1 జనం సాక్షి**

ప్రాఖ్యత కవి, రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి రచించిన కథా సంపుటి బందారం కథలు పుస్తకం ఆవిష్కరణ సభ ఈ నెల 8 న సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరుగుతుందని మంజీరా రచయితల సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో మంగళవారం కార్యక్రమ ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కె. రంగాచార్య, ప్రధాన కార్యదర్శి సిద్దంకి యాదగిరి, ప్రముఖ రచయిత పప్పుల రాజిరెడ్డి, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు పొన్నాల బాలయ్య,గౌరవ అధ్యక్షులు తోట అశోక్, తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు నందిని భగవాన్ రెడ్డి, కవి గంభీర్ రావుపేట యాదగిరి, మరసం ఉపాధ్య క్షులు అలాజ్ పూర్ శ్రీనివాస్, కవి మధుసూదన్ రెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ ప్రఖ్యాత రచయిత, కవి డాక్టర్ నందిని సిధారెడ్డి కవిగా సాహిత్య ప్రపంచం లో తనదైన చెరగని ముద్ర వేశాడని అన్నారు.. ఆయన స్వగ్రామమైన బందారంలో



తన జీవిత అనుభవ సారాన్ని కథలు గా రూపొందించి " బందారం కథలు " పేరిట విలువరించారని తెలిపారు.

ఆ కథా సంపుటి ఆవిష్కరణ సభ సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఈనెల 8 న మంగళవారం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు ప్రముఖ పత్రికా సంపాదకులు కె. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. సభలో ప్రముఖ గాయకుడు, కవి, శాసన మండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్ ఆత్మీయ అతిథిగా హాజరావుతారని తెలిపారు. రచయిత వి. శంకర్ పుస్తక పరిచయం చేస్తారని తెలిపారు.సభలో ప్రముఖ రచయితలు తైదల అంజయ్య, పొన్నాల బాలయ్య, సిద్దెంకి యాదగిరి తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో సాయంత్రం 4:30 కి ఈ సాహిత్య సభ ప్రారంభం అవుతుందని కవులు, రచయిత లు, సాహిత్య కారులు, గాయకులు, కళాకారులు సభకు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు అండ

**- మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం**

**చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 01 :**

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఎంతో ఆర్థికంగా సహాయపడుతుందని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం అన్నారు. చేర్యాల పట్టణంలోని 9వ వార్డుకు చెందిన ఉడుగుల లింగం కుమార్తె పూర్ణిమ ఆరోగ్య కారణాల రిత్యా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని సంప్రదించగా పూర్ణిమకు రూ. 37,500 సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు చేయించారు. మంత్రి ఆదేశాల మేరకు మంగళవారం చేర్యాలలో వారి ఇంటి వద్దకు వెళ్లి చెక్కును అందజేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడాల నాగరాజు, ఒగ్గు మల్లేశం, వెలుగల దుర్గయ్య, ఎర్ర మైసగల్ల గణేష్, తాటిపాముల పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

# హెూరాహెూరీగా కుస్తీ పోటీలు

**- కర్ణాటక, మహారాష్ట్ర నుంచి వచ్చిన మల్లయోధులు**

**నారాయణఖేడ్ ఏప్రిల్ 01 (జనం సాక్షి)**

మత్తడి పోచమ్మ జాతర ఉత్సవాలను పురస్కరించుకొని నారాయణఖేడ్ జంట గ్రామమైన మంగల్ పేటలో మంగళవారం నిర్వహించిన కుస్తీ పోటీలు హెూరా హెూరీగా కొనసాగాయి. ఉత్కంఠ భరితంగా కొనసాగిన ఈ కుస్తీ పోటీలను చూసేందుకు భారీ ఎత్తున ప్రజలు తరలివచారు. స్థానిక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం నిర్వహించిన కుస్తీ పోటీల్లో కర్ణాటక , మహారాష్ట్ర ప్రాంతాలతో పాటు నారాయణఖేడ్ పరిసర గ్రామాలకు చెందిన మల్ల యోధులు పాల్గొని తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఈ పోటీలను పురస్కరించుకొని నిర్వాకులు పహిల్ వాన్ ల స్థాయిని బట్టి రూ.10 నుంచి రూ.500 వరకు పోటీలు నిర్వహించారు. అంతేకాకుండా చివరి పోటీలో5 తులాల వెండి కడియాన్ని విజేతలకు



అందించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పహిల్ వాన్ లు కుస్తీ పోటీలో పాల్గొంటూనే ఉన్నారు. నారాయణఖేడ్ ప్రాంతాల్లోని గ్రామాల్లో నిర్వహించే ఉత్సవాలలో భాగంగా కుస్తీ పోటీలను నిర్వహించడం ఆనవాయితీగా మారింది. మత్తడి పోచమ్మ జాతర సందర్భంగా గత కొన్ని శతాబ్దాలుగా ఈ పోటీలు నిర్వహి స్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం పరిస్థితుల్లో యువత, క్రికెట్, తదితర క్రీడాల పట్ల మోజు చూపుతున్నప్పటికీ గ్రామీణ ప్రజలు మాత్రం ఈ కుస్తీ పోటీల పట్ల మోజును వీడడం లేదు. ఈ పోటీలను వీక్షించడానికి చిన్న, పెద్ద మహిళలు అనే తారతమ్యం లేకుండా భారీ ఎత్తున తరలివచ్చారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు సైతం ఏర్పాట్లు చేశారు.